50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం
Regd No. H Nt. 18
విడిప్రతి 50 పైసలు
శుక్రవారం 14-9-1979

శ్రీ వెంకటేశ్వర
ఫోటోస్టాట్
కాపీయింగ్ సెంటర్
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2
జెరాక్స్ ఫోటో స్టాట్
డూప్లికేటింగ్
టైప్ : తెలుగు, ఇంగ్లీషు
ఫోన్ నెం : 2188
అన్నిరకములైన డాక్యుమెంట్లు, మార్కుల జాబితాలు, లైసెన్సులు మొదలగునవి కాపీలతిని ఇవ్వబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 50 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 36

అన్నిరకముల ఇనుపసామానులు, కమ్ములు, బండిపట్టాలు, ఆంగ్లేర్లు మరియు చీలలు, పైపులు, హాండ్ పంపులు, పారలు, పలుగులు వగైరాలకు విచ్చేయండి.
రామా స్టీల్స్
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
(ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద)
నెల్లూరు-3 ఫోన్ : 2017

# రాష్ట్రంలో ప్రతిపక్షాలన్నీ ఏకం కాబోతున్నాయి!

రాష్ట్రంలో ప్రతిపక్షాలన్నీ ఏకముఖంగా ఇందిరాకాంగ్రెస్‌ను ఎదుర్కోవడానికి గట్టి కృషి జరుగుతున్నది. ప్రతిపక్షాలంటే వెంగళరావుగారి కాంగ్రెసు, ఉభయ జనతాపార్టీలు ఉభయ కమ్యూనిస్టు పార్టీలన్నమాట.

ఆంధ్ర జనతాపేరుతో వెలిసిన లచ్చన్న—సుబ్బారాజుగారల పార్టీ, చరణ్ సింగ్ జనతాలో కలిసిపోతున్నది. జనతా—ఎస్ కు కొత్త నామకరణం జరగడంతోనే, దీని కలయిక పూర్తి అవుతుంది. శాసనసభ్యుల్లో చీలిక తాత్కాలికంగానైనా నివారించుకోడానికే, రెండు జనతాలతో సంబంధం లేని మూడవపార్టీగా ఇది అవతరించింది కాని, లేకుంటే ఆనాడే చరణ్ పార్టీలో చేరిపోయివుండేవాళ్ళు. లచ్చన్న జనతాలోని కొందరు శాసనసభ్యులు ఇందిరా కాంగ్రెస్‌లో చేరుతారనే ఊహాగానం వుణ్ణింది. ఆగానం ఎంతవరకు పోయిందంటే, నీలం సంజీవరెడ్డిగారి అల్లుడు శ్రీ రామభూపాలరెడ్డి మంత్రిగా తీసుకోబడవచ్చునన్నంతవరకు పోయింది. ఇప్పుడు జనతా—ఎస్ వర్గాలనుండి తెలుస్తున్న దాన్నిబట్టి, అటువంటి అవకాశమే లేదంటారు వారంతాకూడా చరణ్‌సింగ్ పార్టీలోనే చేరిపోతారంటారు.

వెంగళరావుగారు ప్రతిపక్షాల సమైక్యతకు ప్రయత్నిస్తున్నారు. శాసనసభలో జనతాపార్టీ నాయకుడు శ్రీ జైపాల్‌రెడ్డి ఇటీవల వెంగళరావుగార్ని కలుసుకుని,

—కొరవ 7 వ పేజీలో

## రేపో మాపో మంత్రివర్గ విస్తరణ?

# 'బాబూజీ' చివరకు ఇం. కాం. లో చేరక తప్పదా?

జగ్జీవన్‌రాం ఏదో ఒకరోజు, ఏదో ఒక మిషతో ఇందిరాన్‌లో కాంగ్రెస్ చేతులుకలపకతప్పదా?

ఒక బొంబాయి వారపత్రిక కథనాన్ని బట్టి గావిస్తున్న ఊహాగానంకాదిది; ఉన్నత రాజకీయ వర్గాలలో ఈప్రశ్న సుడులు తిరుగుతున్నది.

జగ్జీవన్‌రాం సముచితస్థానం కాంగ్రెస్‌లోనేకాని, ఏనాటికీ జనతాకాదు కాంగ్రెస్ అంటే అర్స్ కాంగ్రెస్‌కాదు, చరణ్ సింగుతో చేతులుకలిపిన అకాంగ్రెస్‌అంటే ఆయనకు అరికాలుమంట; ఆయనస్థాయికి, అభిప్రాయాలకు తగింది ఇందిరాకాంగ్రెస్ అనేది నిర్వివాదం.

బాబూజీ జనతాపార్టీ నాయకుడైన నాటి పరిస్థితికి, నేటికి ఎంతో తేడావుంది. జనతాపార్టీ అధికారానికి రాలేదు. తాను ప్రధాని కాలేదు, ఈసారి ప్రధాని ఇందిరాగాంధీయే నని ప్రజావాణి మార్మోగిపోతున్నది

—కొరవ 7 వ పేజీలో

'మైకో' సర్వీసు వారము

తే 17-9-79 ది నుండి 22-9-79 వరకు

మేము 'మైకో' సర్వీసువారము నిర్వహించెదము

పై తేదులలో మాచే సర్వీసుచేయబడు మైకో పంపులకు, ఆటో మైజర్లకు, వాడబడిన విడిభాగములపై 5% మరియు రిపేరింగు చార్జీలపై 50% తగ్గింపు లభించగలదు.

ఈ సదవకాశము ట్రాక్టర్లు, బస్సులు మరియు లారి ఓనర్లు వినియోగించుకొనవలసిందిగా ప్రార్థన.

BOSCH SERVICE — ఇండస్ట్రియల్ యింజనీర్స్ — MICO

మైకో అధికారపూర్వక విక్రేతలు
15/524, ఆర్. ఆర్. స్ట్రీట్, ట్రంకురోడ్డు
నెల్లూరు - 524001.

1980 మార్చినాటికి 'జమీన్‌రైతు'కు యాభయ్యేళ్ళు పూర్తవుతాయి.

యాభై సంవత్సరాలు... నిర్విరామంగా, నిర్విఘ్నంగా, ప్రయోజనకరంగా, సమాజపరంగా సాగిన చరిత్ర!

ఎన్ని సంఘటనలో... ఎన్ని సమరాలో... ఎన్ని అనుభవాలో...! పత్రిక జీవితంలో స్వర్ణోత్సవం ఒక సువర్ణఘట్టం. దానికి అక్షరప్రతీక

## "జమీన్ రైతు" స్వర్ణోత్సవ సంచిక

మార్చి మొదటివారంలో మీ ముందుకొస్తున్న ఈ సంచికను తెలుగువారి ముంగిట ముత్యాల రంగవల్లికగా రూపుదిద్దడానికి ప్రయత్నిస్తున్నాము. అందుకు మీ సహాయ సహకారాలనూ అర్థిస్తున్నాము.

